# పొద్దుక్తె దయ్యాలు తెల్లార్తె మనుసులు



కాంచనపల్లి కమలాకర్ రాజు

■ కూసునోళ్లెల్లా కూసున్నట్లు, నిల వడ్డోల్లు నిలబడ్డట్టు, కొట్టుకు పోయేంతగాలి వెడుతుంది. మొగులు గనపడ కుంటవున్న తెప్పలన్ని గాలికి యెక్కడి యక్కడ గొట్కపోతున్నాయి. అక్కడున్న శింతచెట్లు, యాపశెట్లు, మామిడి శెట్లు—యింకా...యింకా...అన్ని చెట్లు లోతె తల్కాయ లూపుతున్నాయి.

అది మాదిగోల్లవాడ. అన్నీగుడిసెలే — గుడిసెలకొట్టు మోటబాయిఅక్కొండబూ పొలాలున్నాయి. ఓ పెద్ద గుడిసె ముంగట ముగ్గురు మొగోల్లు, యిద్దరాడోళ్లు, గూసో న్నారు. వాళ్ల నడుమ పెద్ద కల్లుకుండు న్నది. ఆండ్లసగము ఇదువరకే కతం సేసిండ్రు.

'గాలి బాగా వెడుతున్నదుల్లా, యింట్లకు పోదాం పాండ్రి, లేకపోతే గొట్కపోతాము.' ముసలోడు నారిగాడు శెట్లమొకాన జూను కొంటన్నాడు.

అయ్య మాటిన్న పేరిగాడు చిన్నదువ్వింపు.

'గింతదానికే బయపడితే యొట్టనయ్యా వింత సేపనిపెడ్తది ? యింకో అద్దగంటవో గంటవో. యింతకుండ కతంజేయంగ యింట్లకోవద్దు.' అనుకుంట కుండలది గిల వలకు బోశిండు పేరిగాడు.

'అరేయిపేరిగో!' అయ్య పిలిశిండు.

'ఏంది?' తల్కాయెలావట్టి జూశింత పేరిగాడు.

'యిప్పుడెన్నిగొట్టిండ్రో యేర్కానా?'

'యెన్ని గొట్టిండ్రు?' కండ్లబొమ్మల వంచి అయ్యనే జూశిండు.

'రొండు జాములు.'

'ఆఁ.' నోరు దెరిసింది ముసలి యెంకి.

'యిప్పుడు రొండుజాముల నాత్రైందా?' ముక్కుమీదికి గొంచబోయింది యేలుకు, పేరిగానిపెండ్లాము లచ్చి.

'లేకపో లేందను కున్నావే. కడుపులు వలుగ దాక్కుంట గూసునోల్లంకు పొద్దెట్ల తెలస్తదే?'

'ఐతే పోదాం పాండ్రియింట్లకు !' మువల్లి శావ్వబోయింది.

'మరికల్లో!' లచ్చి అడిగింది.

'రేపు దాగుదాం తియ్యి!' దానిమామ నారిగాడన్నాడు.

'వద్దు. యిప్పుడే దాగుదాము! రేపటి దాన్కవుంతె కరాబైతది. యీసల్ల పూట గూసేవి తాగకనట, రేపు దాగుదాం, మాపు దాగుదాం అంటవేంది!' అవ్వను శెవ్వకుంట రెక్కవట్టి ఆపి అయ్యతోని అన్నడు, శిన్న కొడుకు నరిశిగాడు.

'నీయిట్టం ! యిప్పుడే దాగుదాం తియ్యి మరి' అనుకుంట ముసలినారిగాడు బోర్లశి వగిలాసల్ని యెల్లల వెట్టిండు.

'లచ్చి!' పేరిగాని పిలుపు.

'ఓ'

'లచ్చి!'

'ఓ, అంటుంటే శెవులినత్తలేవా ?' కొంచెము కోపానికచ్చింది లచ్చి.

'నేనిప్పుడు రొండుసార్లు పిలిశిన్నా !' అచ్చెరువడి లచ్చి కండ్లండ్ల కండ్లు వెట్టి అడిగిండు పేరిగాడు.

అవ్వ నవ్వుకుంటున్నది, 'బాగ దాగుతే ఒక్కపారి పిలిసింది-రొండుసార్లు విలిసింది పోయుంటదా?'

'అయితె వానాయెగని లచ్చి! నువ్వుదాగింది జాలు. పొయ్యిపొలగాండ్లకు బువ్వలువెట్టు.

యెక్కడోళ్లక్కడ నిద్రపోయిండ్రమ్మ పో! యిదివారుకే గింతరాత్రయింది. అన్నాడు లచ్చితోని పేరిగాడు.

లచ్చికి కల్లు విడిసివెట్టి బోబుద్దిగాలె, శివ్వకుంటా అట్లానే గూసున్నది.

'పోవే, అంటె యింక గూసున్నావేంది' ముసల్ది దయ్యవోలె గుడ్లు మిట్లరిచ్చింది

'పాపపుముండ' అనుకున్నది ముసల్దాన్ని మనసుల లచ్చి అలుగుమూతితోని మెల్ల లేశింది. గుడిశెలకొంగనే ఐదుగురు పొ గాండ్లు అక్కడోడు యిక్కడోడు వం పున్నరు బూమ్మీద అందర్నిలేపి కూకుం బెట్టేవారకే అద్దగంటయింది అయిదు కంచాలుదెచ్చి అందరికి బువ్వవెట్టింది.

'నరిశిగాని పెండ్లి యింకెప్పుడు జేత్తా మురా?' గుడిసెముందట పెద్దోన్ని అడుగు తుంది ముసల్ది.

పేరిగాడు మాట్లాడలేదు.

'పిల్లదే మరి!' నరిశిగాడు నవ్వుకుంట న్నడు

'లచ్చిశెల్లె రంగి!'

ముసలినారిగాడు నవ్వుకుంటన్నడు'వాల్లు మనకిత్తరా!'

'యెందుకియ్యరు? యిదివారుకు లచ్చి నిచ్చి వోల్లు, యిప్పుడు రంగినియ్యరా?' అన్నది ముసల్ది.

'ఒక్కతల్లి పొలగాండ్లను ఒక్క నెత్తురు వంచుకోని పుట్టినోళ్ల కియ్యకూడదట గద నే' అన్నాడు నారిగాడు.

'అదంత బామ్మండ్లకు, కోమట్లకు-యియ్యాల్లా-రేపు అన్నపొల్లగాండ్లనే జేసు కోంగలేదటకని, అది నేతోడబుట్టిందాన్ని జేస్కోవద్దట యెవడు జెప్పిండు నీకు? శెప్పినోనింట్ల మన్నువడ' అట్లు మొదలు పెట్టింది ముసల్ది.

'ఐతే రంగిని జేస్కుందామంటావా ?'

'బంగారవోలె!'

యిదంతా గుడిశెలనుంచి యింటున్న లచ్చి కండ్లనుంచి నీళ్లు వడిపింది శేతులు జోడిచ్చి 'అయ్యో! భగవంతుడా, నాశెల్లెను గూడా ఇంకొంపల వడేయ్యకు. యీకట్టాలు దానికి గూడవెట్టకు. నీకు దండము బెడు తున్న' అనుకుంటా ఏడ్సింది లచ్చి.

'అవ్వా! గీడరూపాయి నోటు పెట్టిన తీసినావే?' గుడిసె ముంగట అవ్వ నడుగు తున్నాడు పేరిగాడు.

'యేడ పెట్టినవ్?'

'గీ శింతచెట్టుకింద'

'అయ్యో! ఎవలు దీశిండ్రో కని, నేను దియ్యలేదురా!'

'నరిశిగా! నువ్వు దీశినావా!'

'ఓట్! నే నెందుకు దీత్త.'

'మరెవ్వల్దీత్తరు? అయ్యా నువ్వు దీశ నావా!' అయ్య నడిగిండు పేరిగాడు.

'నేను గూడా దియ్యలేదురా!' నారిగా న్నాడు.

'లచ్చి!' కేక పెట్టిండు పేరిగాడు

గుడిశెలకెల్లి యింటున్న లచ్చి పేరిగాడు పిలువంగనే దబ్బదబ్బ యివుతలకచ్చి పేరిగాని ముందటి కచ్చింది.

'గీడి రూపాయినోటు దీశినావే?' రాంగనే అడిగిండు

'నేను దియ్యలే!'

'మరి యెవ్వల్దీత్తరు?'

'ఏమో! నాకే మెర్క?' జాలి మొకం బెట్టింది లచ్చి.

'సిరి పొగులేత! అవద్దాలాడకు రూపాయిటియ్యి!' పేరిగాని కండ్లెర్ర వడ్డయి.

'నే నెందుకు దీశిన! నా మీద పెడ్తవు?' యేడుపుముఖము పెట్టింది లచ్చి.

'ఆరేయ్ కొడ్కా! యీ ముండనే తీసింది రా! యెందుకంటే యిదువా దాన్క యిది శింత శెట్టుకింద నే గూసున్నది.' అన్నది ముసల్ది.

'సప్పుడు జెయ్యక తీసుకున్న రూపాయి వారెయ్యి! తన్నులు వడేదాన్క వూకోకు' కోపంతోని వురిమిసూశిండు.

'మా అవ్వతోడు నేందియ్యలే! మా శెల్లె తోడు నేందియ్యలే మా అయ్యతోడు నేం దియ్యలే!' లచ్చి కండ్లల్లనుంచి నీల్లదార మొదలైంది.

'పోయిలె కట్టెదేవే అవ్వా! లొంజు తన్ను ద్దింటే అదే శెప్తది.'

లచ్చి బోరుమని ఏడిశి అన్నది. నా ఐదు గురు పొలగాండ్లతోడు నేం దీస్కోలేదు.'

'లచ్చి! ఆకరిసారి చెప్తున్నా. రూపాయి యిస్తవా తన్నుల్దింటావా?'

పేరిగాడు కోపంతోని వూగుతుండు.

'తన్నులేతింట! నేనిందియ్యందే యేడ్కెల్లి తెచ్చియ్యాలే!' లచ్చి యెక్కి—యెక్కి యేడ్చుకుంటున్నది.

ముసల్ది తెచ్చిన కట్టెతోని యెన్నుమీద బలంతోని గొట్టిండు.

'ఓలమ్మో!' కేక పెట్టింది లచ్చి.

'సంపిపారేస్త ముండా, రూపాయి యెక్కడ దాశినవో శెప్పు?'

మల్లొకటి గొట్టిండు.

'అయ్యో! నీకు దండము బెడుతా. నేను దీస్కోలే. నన్ను గొట్టకు. నీ తోడు నాతోడు నా పొలగాండ్లతోడు నేం దీస్కోలేదు.'

'నా మీద ఒట్టేట్కుంటావే నా పొల గాండ్లమీద ఒట్టేట్కుంటావే, యిప్పుడు నిన్ను సంపిపారేస్తా?' దబ్బదబ్బ కట్టెర్గి పొయ్యేదాక్క గొట్టిండు.

ఒడ్డుకు వడ్డ శాపపిల్లోలే లచ్చి గిలగిల గొట్కుంటున్నది. గొడ్డరిచ్నట్లు ఒర్రు తున్నది.

'యింక గొట్టు! సచ్చేదాన్క గొట్టు. అవద్దాలు గూడ నేర్చుకున్నది. బర్దెగిన ముండ.' అనుకుంట శేతుల్దిప్పతుంది ముసల్ది.

'యిత్తవా! యింక గొట్టమంటావా!' బొర్ల వక్కల వన్న లచ్చిని అడిగిండు పేరిగాడు.

సప్పుడ్జేదు. సలిలేదు.

'మాట్లాడవేమే?' ఒ[illegible]

'.................'.

లచ్చి యెన్నుల్నుంచి నెత్తుర్గారుతుంది.

లచ్చి బుజమీమ్మీదినుంచి నెత్తుర్గార తుంది.

లచ్చి నొసల్నుంచి.................

లచ్చి మొకాల్నుంచి.................

లచ్చి శెవ్వుమీదినుంచి................

పిలిశినా మాట్లాడక పొయ్యేవారుకు పేరి గానికి మనుసుల ధడేల్మన్నది లచ్చి ముంగటికుర్కి వంగి యెల్క లేశిండు.

కండ్లు మూస్కోనివున్నది.

'అవ్వా!' కేక పెట్టిండు.

'యేందిరా!' అనుకుంటా దబ్బదబ్బ పేరి గాని ముందరికుర్కచ్చింది ముసల్ది.

'లచ్చి కండ్లు మూస్కపోనీయే!'

'ఆ' అన్కుంట ఆంగిసూసింది ముసల్ది.

మొకంల మొకం బెట్టింది

'సావలేదురా! తెలివిదప్పింది' అన్నది.

పేరిగానికి దడదడ మన్నది. 'మరెట్ల యిప్పుడేం జాత్తాము?' అన్నాడు.

'ఏం లేదు. యెత్కపోయి మంచముల

తెంచెవెట్టుం(డే' అన్నాడు ముసలి నారిగాడు.

'తెల్లారేవరుకూ చచ్చిపోతాదో యేమో?'

'యేం, జావదు'.

నరిశిగాడు, పేరిగాడు యిద్దరు గలిసి లచ్చిని గుడిశెల కెత్తుకపోయిం(డు గాలి దొట్టుడు బందైంది, కొంచము సేపటికి.

'బువ్వవెడుత్నరాం(డుల్లా!' మొగన్ని, కొడుకుల్ని గుడిశెలకొయ్యి పిలిశింది యెంకి.

'అవ్వా! లచ్చిగూడా దిన్లేదే బువ్వ' పేరిగా డన్నాడు.

'పాపు బత్కుల్లున్న దావ్కొందురా బువ్వ? పాడుముండ, సచ్చినా మంచిగుండు!' అన్నది ముసల్ది, కుండలున్న బువ్వను కంచంలకు దోడుకుంటా.

* * *

'తెల్లారిందులో, లెవ్వం(డులో' అనుకుంట కోడిపుంజులు లోల్లివెడుత్నయి. 'మా గుడిశెల్నా, మిమ్మల్నా మాడ్సి పొరెత్త' అనుకుంట సూ(రుడు మొగుల్నిది కత్తున్నడు. యింటిముంగటి శింతశెట్టు మీద కాకుల, శెవులు పరిగిపొయ్యేటట్టు ఒ(రుతున్నయి.

లచ్చి మంచంల లేశికూసున్నది. నుట్టు జూసింది. ఓ మంచముల పేరిగాడున్నడు. యింకోదాండ్ల నారిగాడు, యింకోదాండ్ల నరిశిగాడు వన్నరు. బూవిమ్మీద బొంతేసుకొని యెంకి, ఐదుగురు పొలగాండ్లు వన్నరు.

లచ్చి యొమ్ము ముట్టుకొని నూశింది. రైకె నెత్తురు కంటుకపోయింది. గుంజాతె రాలేదు. బలంతోని గుంజాతే మల్ల



నెత్తురు గార్తది.

లచ్చి మెల్లగ మంచములకెల్లి లేశి నిలవడ్డది. నొాకాల్లు జాడిచ్చింది. అయినా వడువరాలే.

తల్కాయెల సూదులు గుచ్చినట్టు నొత్తుంది.


కాల్లుఒల్లు— బిల్లువంటున్నయ్.

పెయ్యిలున్న నరాలన్నీ సలుపుతున్నయి.

'అయ్యో భగవంతుడా! నన్నెందు కింత గోసబోసు కుంటున్నవ్?' అనుకుంట అట్లే నిలవడి గోడిశేపు యేడ్చింది. 'యెంతయేడిత్తె ఏం లాభము? ఆడుగొట్టుకూకుంటాడా? రొం(డోజుల కోపారన్న గొడ్తడు. యీ తన్నులిన్నుకుంట కుక్కబతుకు బతుకు డెందుకు? సత్తె మంచిగుండు?'

'కని......కని ఐదుగురి పొలగాండ్ల గతేమైతది? తను జత్తే ఆడు యింకోదాన్ని జేసుకుంటాడు. అది తన పొలగాండ్లను కట్టపెడ్తది. వద్దు! తను జచ్చిపోవద్దు. యెంత గొట్టినావడాలే! పొలగాండ్లకోసం తను బతకాలే' అనుకున్నది.

మెల్లమెల్లగ కుంటుకుంట వాకిట్లకోయింది లచ్చి. శీపురుతోని వాకిల్నంత వూడిశి అలుకు జల్లింది! బాయికాడికోయి పండ్లు దోముకొని మొకం గడుక్కున్నది. మొకం గడుక్కుంటుండగ నారిగాడు లేశి బాయికాడి కచ్చిండు. లచ్చితోని నారిగాడు మాట్లాడలేదు.




మొకం కడుక్కొని గుడిశెలకోయి అందర్ని లేపింది. బట్టలు మంచాలు దీశి యిల్లూడిసింది.

'యెంకవ్వా. లచ్చీ! రాం(డుల్లా' గుడిశె ముంగట్నుంచి నొయ్యేటోల్లు శేకలు వెడుతుం(డు.

లచ్చి కొడుకలి శేతపట్టుకొని యింటి ముంగటికచ్చింది. 'మీరయితె నడువుం(డీ, నేను మొకం గడుక్కొనత్త' అన్నది ముసల్ది.

కోతకొయ్యేటోల్ల గుంపు కదిలిపోయింది.

ముసలి యెంకి బాయికాడికొయ్యి మొకం గడుక్కున్నది. యింట్లకచ్చి బువ్వదిన్నది. తిని కొడవలి శేత వట్కున్నది.

'అయ్యా!...... అయ్యా! ......' లచ్చి పెద్దకొడుకు గుడిశెలకురి కచ్చిండు దబ్బ దబ్బ.

'ఏందిరా?' పేరిగా డన్నాడు.

'ఇగో! మన గుడ్సెనక ముండ్లకంపకు యీ రూపాయినోటు దట్కొనున్నది'. వాని శేతుల రూపాయి నోటున్నది.

'ఆఁ' పేరిగాడు నోరు దెరిశిండు. వాని కండ్లండ్లనుంచి నీల్లు టపటప రాలినయి. యెంకి ముక్కుమీదేలేసుకున్నది. నరిశిగాడు గుడ్లు మిటకరిచ్చిండు.

'పాపం! ఉత్తగ అదినెను గన్ని దెబ్బలు గొడితివి! అన్నడు నరిశిగాడు పేరిగాన్ని జూసుకుంట.

* * *

ఎండిపోయి అంగిపోయిన ఆరిశేనుమ అంగి దబ్బదబ్బ గొత్తుం(డు ఆడోల్లు.

కొంచెము దూరంగ గోత్తున్న లచ్చి తల్లి, లచ్చిని జూడంగనె దెగ్గెరికచ్చింది.

'నీ అత్తేదే లచ్చి?' రాంగనే అడిగింది.

'యింక రాలే! వత్తపా అన్నది.'

'అవ్వా?'

'ఏందే!'

'రంగి లగ్గ మెప్పుడు జేత్తరా?'

ఆ మాటినంగనే లచ్చి తల్లి తల్కాయిలా వట్టిజూశింది. 'ఎందుకూ?' అన్నది.

'మా మర్దికిత్త నన్కుంటున్నరా?'

'ఓయ్! మే మెందు కిత్తమన్కుంటు న్నాము'.

లచ్చి మనసు వల్లవడ్డది. 'గదే శెప్పా లన్కుంటున్న! నీ కాల్మొక్త. మా మర్దికైతె యియ్యకుండి?'

'ఎందుకు?'

'మా అత్త మంచిదిగాదు, మా మామ మంచోడుగాదు, మా మర్ది మంచోడుగాదు బాగా కట్టబెడ్తరు''

'నిన్నేమన్న కట్టపెడ్తుండ్రా?'

'ఓయ్! ననేమంటలేరు! బంగారమోలె చూస్కొంటుండ్రు?' అని లచ్చి బొంకింది

'మరి రంగిని గూడ బంగారమోలె జూస్కొరా?'

లచ్చి బయపడ్డది 'అదె యిత్తర రంగిని?'

## పొద్దూకే దయ్యాలు...

'యెట్లైత్తేమ ఒక్కతల్లి పిల్లగాండ్లు గదా?'

'యేది నా పిదొక్కోట్కొ యియ్యవని?' లచ్చి దబ్బదబ్బ అడ్గింది

'నా పానంబోయిన యియ్య! నీ తోడియ్య' అన్నది మువల్లి

'హవ్వ!' అన్కున్నది లచ్చి

రొండు జాములొగ్గట్టొచ్చ్రదు అందరు బువ్వల్ది తీందు కిండ్లల్లకోతున్న లచ్చి పోలేదు

'యేమాయెనే లచ్చి! నువ్వు రావా?' అడ్గింది అవ్వ

'పొద్దుగాల్లనే తినచ్చిన'

లచ్చి తల్లి ముక్కుమీదేలేస్కున్నది. 'మల్ల దినవా?' అన్నది

'ఇదిగో, మా అత్త సద్దిదేనుబోయింది. తెచ్చినంక దింట' అని బొంకింది నిజమే నన్కొని లచ్చి తల్లి దినపోయింది

కడుపుల వురుముతుంది కొయ్య శాత నైతలేదు కండ్లు మూస్కపోతున్నయ్ అయినా యింటికి బువ్వదినపోలేదు ఒక్కతే కోత్తున్నది

యిండ్లల్లకోయిపోళ్ను అందురు ఒక్కొక్కలు అచ్చిను లచ్చి అత్త యెంకి రాలేదు పొద్దాల్ల అచ్చిందిగని పగల్కొందుకు రాలేదో?

అందరు కొడువండ్లు వట్టి దబ్బదబ్బ గొత్కుమ, పాట వాడుకుంట

దీపాలు గూట్ల వెట్టేయాల్లయింది కైకిలి పైసలడుక్కొని బొడ్ల జెక్కుకొని నడుత్తుంది లచ్చి

'రంగి—రంగి, రంగి—ఎప్పుడు గూడ రంగివాదికే పోతుంది జీవునము

రంగిని తన మర్ది నరిశిగాని కిత్తె బాగుండది తన మొగడూ, మర్ది—అత్త మామ పొద్దూకుతేదయ్యాలు తెల్లారె మనుసులు నాత్రంత దాగి తంధనాలాడ్తరు. పెండ్లాలను కొడ్తరు శీ, యిటున్న సూర్యుడు అటు బొడిసినా నా బంగారము సొంటి శెల్లె రంగిని యీ పాపాత్ముల నడుమ పడనియ్య' అనుకొని మనుసును గట్టిగా జేస్కొన్నది లచ్చి

గుడిశెల అడుగు వెట్టంగనే యెదు యింగ దబ్బదబ్బ వురికచ్చి విగ్గితగా లిచ్చుకున్నాడు పేరిగాడు

'నా లచ్చీ, నిన్న నిన్ను గంతగొట్టిన నా శేతులు కాల్లె కొను ఆ రూపాయి దొర్కినప్పటినుంచి నా జీవునమంత నీమీదికే గొట్కొంటున్నది నీకు దండము బెడుతనే. పొద్దట్నుంచి వుపాసమున్నవు దా! బువ్వ దిందువు?' అన్నాడు రెక్కవట్కొని



నవ్వు-పువ్వు (ఫోటో : [illegible])

'రూపాయి దొరికిందా?' లచ్చి నోరు దెరిశింది

'పొద్దుగాల్నే దొర్కింది మన గుడిశెన్క ముండ్ల కంపకు దట్కొన్నది నిన్న వుత్తగ గప్పి దెబ్బలు గొడ్తిని నా జీవునము పోదు గాను' అని లచ్చి గద్వవట్కొని 'లచ్చి! నాత్రిగూడ నువ్వు బువ్వ దిన్లే నా గడు పుల నల్లజేసినట్లయితుంది, దా' అన్నాడు బతిలాడుకుంట

లచ్చి న్యాలకు మొకమేశి 'నా కాకలైత లేదు' అన్నది

ఆ మాటిని పేరిగాడు యేడుపు మొకం బెట్టిండు 'నామీద నీకు గంతకోపముంటె నన్ను గొట్టు' అన్నడు

లచ్చి మనసు నీళ్లు నీళ్లయింది తల్కాయెలా వట్టి పేరిగాని కండ్లల్లకు జూశింది పేరిగాని కండ్లు లచ్చికండ్లను బతిలాడుతునయ్

యిదువారకటి దంతా మరిసిపోయి పేరిగాని యెన్కయింట్ల కొయ్యకంచంలకు బువ్వదోడుకున్నది లచ్చి

పేరిగాడు లచ్చిదగ్గెర గూసున్నడు

ఐదుగురు పొలగాండ్లు ఒగనెన్క ఒగడువచ్చి లచ్చిని దయ్యాన్ని జూశినట్టు జూత్తున్నరు

'దగ్గెరికి రాండ్రి' పిలిశింది లచ్చి

అందరువోయి తల్లినట్టు గూసున్నరు

ఐదుగురి పొలగాండ్లకుపెట్టి తను తిన్నది

* * *

బగ్గనాత్రైంది

నిన్నటి దానికన్న కొండంత లున్నది కల్లుకుండ దానిసుట్టు ముసలినారిగాడు, పేరిగాడు, నరిశిగాడు, యెంకి గూసున్నరు ఒగలకన్న ఒగలు యెక్వదాగుతున్నారు

'లచ్చి'! పిలిశిండు పేరిగాడు

'ఏంది?' దూరంగ మంచమ్మీదినుంచి మాట్లాడింది లచ్చి

'దా!'

'ఎందుకు?'

'తాగేతందుకు'

'వేన్నాగ'

ఆమాటిని పేరిగాడు తల్కాయె లోవట్కె లచ్చిని జూశిండు 'ఎందుకు దాగవ్' అన్నాడు

'ఆకల్లులమన్ను పొయ్య తాగుతేమత్తది యియ్యాల్లట్నుంచి నేను బంద్ జేత్త'

పక్క డవక్కడ నవ్విండు పేరిగాడు.


మైకో
ఫ్రీ ఫిల్టర్ ఇన్సర్ట్
ధర తక్కువ
ఫిల్టరింగ్‌లో ఎక్కువ సమర్థవంతమైనది



మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్.
బెంగుళూరు

MICO LICENCE BOSCH

ఆమోదింపబడిన రిప్రెజెంటెటివ్స్

దుర్గ డీజెల్ హౌస్ గోపాల్ రెడ్డి రోడ్ విజయవాడ 2 ■ ఇండస్ట్రియల్ ఇంజినీర్స్, 7 వుడ్స్ రోడ్ మద్రాస్-2 ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్స్ కాశీశ్వర రావు రోడ్ బకింగ్ హామ్ పేట పి ఒ విజయవాడ ■ పయొనీర్ ఆటోమొబైల్స్ ట్రంక్ రోడ్ గుంటూరు-1 ■ ప్రీమియర్ ఏజన్సీస్, 'దుర్గ భవన్ 141 రాష్ట్రపతి రోడ్ సికిందరాబాద్ ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పి బి నెం 42 మఖాన్ రోడ్ కాకినాడ-1 ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ శివాలయం స్ట్రీట్ బందరు రోడ్ విజయవాడ 2 ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సౌథార రోడ్ వాల్ టెయిర్ ఆర్ ఎస్ విశాఖపట్నము 4 ■

7


ASP-MICO 169-TEL.

శ్రేష్ఠది!
టినోపాల్
యొక్క
మితవ్యయ ప్యాక్




'ఆ తెల్లని తెల్లదనం కోసం.
'రెగ్యులర్ ప్యాక్‌లో కూడ లభిస్తోంది.
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్
సుహృద్ గైగీ లిమిటెడ్, బొంబాయి-1.
sgt 31/67 TL






లిచెన్‌సా
వాడండి
DZ 1613 A TG


## పొద్దూత్రై దయ్యాలు...

'కళ్ళు మూసుకున్నటిది యాతాకంతనే లేదే లచ్చి!' అన్నాడు నవ్వుకుంటూనే—

లచ్చి మాట్లాడనే లేదు.

'అది దొరసాని తియ్యలా, నరిసిగాని అగ్గము మాట్లాడుతా ఉంటె మన్ని లచ్చి తోని మాట్లాడవడితివి' అన్నాడు మునలి నారిగాడు.

'ఏంది నెప్పు!' అన్నాడు పేరిగాడు— నారిగాని దిక్కు తిరిగి.

'యాసడుము నుంచి తిరాలున్నాయట'

'ఫుంటుంది?'

'మన నరిసిగాని అగ్గము కేత్తాము'

'నేనడ్డన్నానా? రంగిని పట్టుకెయ్యండి? రంగి గునం మనకెర్క లేదా, నరిసిగాని గునం వాల్లకెర్క లేదా? బంగారమోలుంటది. వచ్చే అమావాస దాటితె మంచిదినాలుండయి. ఎగా నడుమనే శెయ్యాలే.'

వాల్ల మాటలిని లచ్చి కోపముతోని మంచముల కెల్లి లేచినిలవడ్డది.

'కని వాల్లిత్తరో, ఇయ్యరో!' మునలో డన్నడు.

'యెందుకియ్యరు?' అని కోపంతోని 'ఇయ్యకపోతే దొంగతనంగ యెత్కచ్చి కేత్తాము' అన్నడు పేరిగాడు.

లచ్చి మండిపోయి అన్నది. 'హా తాత సొమ్మా, యెత్కచ్చేందుకు.'

పేరిగాడు లచ్చినిజూసి పండ్లుగొరికి 'మేమేమన్న జెమ్కుంటాము. నడుమనీకేంది?' అన్నాడు కోపంతోని.

'నా కెల్లిమీద నాకుపట్టిలేదా?' అన్నది లచ్చి గుడ్లు మిట్కరిచ్చి.

'ఐతేనయమే! నీ కెల్లెను లేలుకచ్చి అగ్గముజేయి నరిసిగానితోని' పేరిగాడన్నాడు.

'నాపానముండగ నా కెల్లెను యీయింట్ల వడనియ్య' అన్నది లచ్చి కోపముతోని.

పేరిగాని కండ్లెర్రవడ్డయి. కిందిపెద మును పండ్లతోని కనుక్కుని కొరుక్కున్నడు.

'పెడుముండా! నీ పానముండగ నీ కెల్లెను నరిసిగానికి జెయ్యనియ్యవా? ఐతే యిప్పుడే నీపానాన్ని జంపిపారేత్త జాడు' అనుకుంట జాత్కుకుని కాలుసెత్తె లచ్చిమీది కిరికిండు.

'సీ లమ్మా!'

కుప్పరాయి తొస్సమీద పడంగనే సొపుకెకపెట్టి జామీద పడ్డది లచ్చి.

'అయ్యో! అయ్యో! గంతదెబ్బ గొట్టి నేందిరా?' యెంకి ఐయంతోని ఒర్రింది.

'కొట్టుకుగాడు, సంపిపారేత్తమంటడు' అనుకుంటదమ్మ తిత్తున్నడు పేరిగాడు.

లచ్చి లెవ్వలేదు. పడ్డది పడ్డట్టేవున్నది.

'లచ్చి!' పిలిసిండు నారిగాడు.

'— — — — — —.'

తెలిల్లుమన్నది అందరికి. ఒగల మొకొ మొగలు జూసుకున్నారు. 'మల్ల విన్నటోళ్ళ తెలివితప్పిందో యేమో!' అన్నది యెంకి.

'గంత దెబ్బదాకినంక దెలివితప్పదా! పావకి?' అన్నాడు నరిసిగాడు దాగుకుంటునే.

ఆమాట నంగనే అందరికి ఐయమైంది. దబ్బదబ్బ యెంకిపొయ్యి లచ్చిని కుదిపి ముక్కుకాడ యేలువెట్టింది. లచ్చి ఐప్పిపోతే, మొనదీత్తున్నది.

'పావలేదురా, పేరిగా! తెలివి దప్పింది' అన్నది యెంకి.

అందరి మనసులు పల్లవడ్డయి.

పేరిగాడు, నరిసిగాడు, లేచి లచ్చిని తావట్కకపోయి మంచముల పండవెట్టిన్రు.

* * *

తెల్లారింది.

మంచముల లచ్చిలేదు. అందరు నోర్లు దెరిసిన్రు.

పేరిగాడు లచ్చి ఆవ్వోరింటి కురికుండు, అక్కడున్నదేమోనని.

'నాలచ్చి నేమిజేసిం దుల్లో' అనుకుంటా ఏడుపు మొదలువెట్టింది పేరిగాడడ్డంగనే మునల్ది.

వూరంతా జల్లెడవట్టి గాల్సిన్రు దొర్కలే.

రెండుజాముల పొద్దుకు గుడిశెన్క మోటబాయిల, బోర్లబొక్కల దేలింది లచ్చి. ●